జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 18 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 7



## విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలి..



2లో...

# ప్రజాపాలనలో గృహజ్యోతికి తప్పని తిప్పలు

2లో..

- కొత్త దరఖాస్తులకు అవకాశం ఎప్పుడు ?
- నిరంతర ప్రక్రియ అమలు ఎక్కడ ?
- అర్హత ఉన్నా అందని జీరో బిల్లులు
- ఆపరేటర్ల తప్పులు..గృహజ్యోతికి తిప్పలు..
- ప్రవేట్ వ్యక్తులకు దరఖాస్తుకి 10 నుండి 15 రూపాయలు కాంట్రాక్టు
- తప్పుల తడుకగా డేటా ఎంట్రీ
- 10నెలలు గడుస్తున్నా నిమ్మకు నీరుఎత్తనట్లు ప్రభుత్వం
- రేషన్ కార్డ్స్ లేనివారికి గృహ జ్యోతి అందని ద్రాక్షేనా..?
- ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో తామేమీ చేయలేమంటున్న ఆఫీసర్లు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2023 డిసెంబర్ చివరి వారంలో ప్రారంభించిన గృహజ్యోతి పథకం అమలులో లోపాల వల్ల ప్రజలకు తిప్పలు తప్పడం లేదు... గృహ జ్యోతి పథకం అమలు మాత్రం అస్తవ్యస్తంగా సాగుతున్నది. ఆన్‌లైన్ లో ఎంట్రీలో జరిగిన పొరపాట్ల కారణంగా వందలాదిమంది నమోదు కాకపోవడంతో తంటాలు వచ్చి పడ్డాయి. అన్ని అర్హతలు ఉన్నా సున్నా బిల్లులు రాక ప్రజలు ఆందోళన చెందుతున్నారు... ఆన్‌లైన్ ఎంట్రీలో జరిగిన పొరపాట్ల కారణంగా వేలాదిమంది గృహ జ్యోతి స్కీంకు దూరమయ్యారు... జీరో బిల్లుకు బదులు వేల రూపాయల బిల్లులు చేతికి అందడంతో అయోమయానికి గురయ్యారు. ఇదేంటని విద్యుత్ అధికారులను అడిగితే తమ వద్ద పరిష్కార మార్గం లేదంటున్నారని ఆవేదన చెందుతున్నారు...

◆ జమ్మికుంట, ప్రజాజ్యోతి





## హత్య కేసును చేధించిన కోరుట్ల పోలీసులు

- అదుపులో ఐదుగురు నిందితులు...
- పరారీలో ఒక నిందితుడు
- ఒక కత్తి, నాలుగు సెల్ ఫోన్లు, రెండు బైకులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డిఎస్పి ఉమామహేశ్వరరావు



**కోరుట్ల, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్ లో మంగళవారం రాత్రి సమయంలో జరిగిన హత్యకేసులో నిందితులను అరెస్ట్ చేసిన కోరుట్ల పోలీసులు సంబంధించిన వివరాలను డిఎస్పి ఉమామహేశ్వరరావు వెల్లడించారు. హత్యకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...బోయిని సాగర్ కి ఇప్పకాయల నరేష్‌కు మధ్య గొడవ జరగగా గుద్దేటి వెంకటేష్ మధ్యవర్తిగా వ్యవహరించి రాజీ కుదురుచడానికి ప్రయత్నాలు చేసిన సమయంలో మృతుడు సాగర్ అందుకు నిరాకరించి నేను ఎప్పటికైనా మధు,నరేష్ లను చంపుతామని సాగర్ బెదిరించారు. అదే రోజు 10 గంటల సమయంలో

మిగతా 2లో...

# తిలా పాపం తల పిడికెడు
## ఆర్జీ-3 జీఎం ఆఫీస్

2లో..

- పెద్ద ఎత్తున చిన్న స్థాయి ఉద్యోగి కార్యక్రమాలు
- సహకరిస్తున్న వారిపై విజిలెన్స్ కన్ను




## సిరిశాల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సిరిసిల్ల, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి**

సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం స్వామివారి రథాన్ని లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు..విప్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకొన్నారు.



## ఖని లో ఘనంగా వాల్మికి జయంతి వేడుకలు




గోదావరిఖని, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి)

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం సింగరేణిఆర్జీ–1 జియం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆర్.జి.1 ఇంచార్జ్ యస్.ఒ.టు. జియం ఆంజనేయ ప్రసాద్ ముఖ్యఅతిధిగా హాజరై వాల్మికి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ఆదికవి వాల్మికి మహర్షి ఆది కావ్యం రచించారని, ఒక సాదారణ వ్యక్తిగా రత్నకరుడుగా కుటుంబాన్ని పోషించుటకు దారి దోపిడీలు చేస్తూ ఉండేవాడని, మహానుభావుల సాంగత్యంలో పరివర్తన చెంది తపస్సు చేసి గొప్ప వ్యక్తి గా మారి రామాయణ కావ్యాన్ని రాసాడని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఐఇడి ఎజియం ఆంజనేయులు, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి ,పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సీనియర్ పివోలు శ్రావణ్ కుమార్,హన్మంతరావు, ఏఐటియుసి జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలి.. కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

విద్యార్థులు గెలుపోటములతో సంబంధం లేకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ లో జిల్లా విద్యాశాఖ – సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 9 నుంచి 12 తరగతుల వరకు విద్యార్థులకు ఆరు అంశాల్లో(సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యాలు, చిత్రలేఖనం, స్టోరీ టెల్లింగ్ ) పోటీలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి ఎంతో ఆకట్టుకుంటుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఈఓ జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తిలా పాపం తల పిడికెడు
## ఆర్జీ-3 జీఏం ఆఫీస్

రామగిరి, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):

ఇటీవల ఆర్జీ – 3 కార్యాలయం పై వస్తున్న అవినీతి ఆరోపణలు ఇటు కార్మిక వర్గాల్లోనేకాక, స్థానిక ప్రజల్లో సైతం తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఆ చర్చల్లోనీ వాస్తవలను తెలుసుకునే ప్రయత్నంలో... ఒక చిన్న స్థాయి ఉద్యోగి తన స్థాయికి మించి కార్యకలపాలు చేస్తున్నట్లు వినికిడి. చేసే పనుల్లో నిజాయితీ చూపాల్సిన సదరు ఉద్యోగి, ఇంతలా అక్రమార్ధనకు పాల్పడ్డానికి ఊతం ఎవరిస్తున్నారన్నది సమాధానం దొరికే ప్రశ్న అయినప్పటికీ, విజిలెన్స్ విభాగం సమయం కోసం వేచి చూస్తున్నట్లు కార్మికుల నుండి వ్యక్తమవుతున్న అభిప్రాయం. సదరు చిన్నస్థాయి ఉద్యోగి చేస్తున్నకార్యకలాపాలపై ఇప్పటికే విజిలెన్స్ బృందం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయగా, చిన్నస్థాయి ఉద్యోగి చేసే కార్యక్రమాల్లో తిలా పాపం తల పిడికెడు అన్న చందంగా మరే క్రమంలో విజిలెన్స్ డేగ కన్ను ఎవరిపై పడుతుందోనన్న చర్చ ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. పూర్తి వివరాలు "అతి త్వరలో మీ ప్రజాజ్యోతి" లో..

# ప్రజాపాలనలో గృహజ్యోతికి తప్పని తిప్పలు

జమ్మికుంట, అక్టోబర్17(ప్రజాజ్యోతి ):

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియని ప్రతి నెలలో మొదటి 10 రోజులు ప్రజాపాలన దరఖాస్తులు తీసుకొని ప్రజలకు అవసరమైన పథకాలను అందించడానికి నిరంతరంగా కొనసాగే ప్రక్రియ అని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు.. కానీ ఆచరణలోనికి వచ్చేసరికి మాత్రం ప్రజలకు మొండి చేయి చూపించారు...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలోని అభయహస్తం పథకంలో గృహ జ్యోతి దరఖాస్తులు చేసుకున్న తమ కష్టాలు,తీర్చేది ఎన్నడు.?జీరో కరెంట్ బిల్లు వచ్చేది ఎట్లా? అని గృహజ్యోతి కోసం ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు..



### తప్పల తడకగా ఆన్ లైన్ ఎంట్రీ

గ్రామాలు, మున్సిపాలిటీల్లో తీసుకున్న ప్రజాపాలన దరఖాస్తులను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీ కార్యాలయంలో ఎంట్రీ చేయాల్సి ఉండగా కంప్యూటర్ ఆపరేటర్ల కొరత ఉండడంతో తక్కువ సమయంలో డేటా ఎంట్రీ చేయాలని ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడంతో అధికారులు చేసేది ఏమీ లేక ప్రైవేట్ ఆపరేటర్ల కి దరఖాస్తు కి 10నుండి15రూపాయలు ఇచ్చి ఆన్ లైన్ చేపించారు. ఇందులో చాలా మందికి సరైన అనుభవం లేకపోవడంతో దరఖాస్తుదారుల పేర్లు, మీటర్, తెల్లరేషన్ కార్డు, ఆధార్ నంబర్లను తప్పుగా నమోదు చేశారు...కొంతమంది ఆపరేటర్లు ఎన్ని దరఖాస్తులు చేసుకుంటే అంత అమౌంట్ వస్తుంది అనేటువంటి తాపత్రయంతో దరఖాస్తు ఫారంలో నింపిన వివరాలను కూడా ఎంట్రీ చేయడం మర్చిపోయి తీరా ఇప్పుడు అవి ఎడిట్ ఆప్షన్ లేకుండా పోయాయి...అలాగే ఒక్కో గ్రామంలో, ఒక్కో వీధిలో ఒక్కో విధంగా ప్రజాపాలన అప్లికేషన్ నంబర్లు ఇచ్చారు. ఈ అప్లికేషన్లు నేరుగా విద్యుత్ సంస్థల చేతికి వెళ్లడంతో వారు కూడా తప్పులు సరిచేయకుండానే ఓకే చేసేశారు. దీంతో చాలా మంది అర్హులైన వారు కూడా గృహజ్యోతి స్కీమ్ కి దూరం అయ్యారు...మళ్లీ, దరఖాస్తు సవరణ చేద్దాం అని వెళితే సైట్ ఓపెన్ కావడం లేదని ఆపరేటర్లు చెప్తున్నారు...

### ఎడిట్ ఆప్షన్ లేదు.. కొత్త దరఖాస్తులకు అవకాశం లేక ఇబ్బందులు

ప్రజాపాలన అప్లికేషన్లకు సంబంధించి ప్రతీ మండలం, మున్సిపాలిటీలలో ప్రభుత్వం సేవా కేంద్రాలను ఏర్పాటు చేసింది. మండలంలో అయితే ఎంపీడీవో ఆఫీసుల్లో, మున్సిపాలిటీలో అయితే మున్సిపల్ ఆఫీసుల్లో ఈ సెంటర్లను ఓపెన్ చేశారు. ఒక్కో ఆఫీస్ లో ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లకు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే అప్లై చేసుకున్నప్పటికీ చాలా మందికి జీరో బిల్లు రాకపోవడంతో రోజుల తరబడి వేలాది మంది ఈ సెంటర్లకు తిరుగుతున్నారు... కానీ సెంటర్లను ఏర్పాటు చేసిన ఆఫీసర్లు ప్రజపాలన అప్లికేషన్ వివరాలను ఎడిట్ చేసే ఆప్షన్ ఇవ్వలేదని కేవలం గతంలో చేసుకున్న దరఖాస్తులో విద్యుత్ సర్వీస్(మీటర్ నెంబర్), ఆదార్ నెంబర్, రేషన్కార్డు నెంబర్, గ్యాస్ నెంబర్ తప్పుగా పడితే సరిచేసే అవకాశం ఇచ్చారు కాని గ్యాస్ నెంబర్,రేషన్ నెంబర్,విద్యుత్ మీటర్ నెంబర్ లో ఏదైనా మొత్తమే దరఖాస్తు దారుడు రాయకుండా వదిలేసిన, డేటా ఎంట్రీ సమయంలో ఆపరేటర్లు మిస్టేక్ లో ఎంట్రీ చేయడం వదిలేస్తే ఎడిట్ కి అవకాశం లేదని అధికారులు చెప్తున్నారు...ఒకవేళ కొత్తగా అప్లికేషన్ ఎంటర్ చేయడానికి ప్రయత్నిస్తే సైట్ లో ఆప్షన్ లేదు.. దీంతో ఎడిట్ ఆప్షన్ వచ్చే వరకు తామేమీ చేయలేమని ఆఫీసర్లు చేతులెత్తేస్తున్నారు...

### రేషన్ కార్డ్స్ లేనివారికి గృహ జ్యోతి అందని ద్రాక్షేనా..?

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యల స్కీములో గృహ జ్యోతి ఒకటి దీని ద్వారా 200 యూనిట్లు ఉచితంగా పొందాలంటే లబ్ధిదారులకు తెల్లరేషన్ కార్డు తప్పకుండా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత నిచ్చారు. అయితే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాత్రం మీడియా సమావేశంలో అర్హులందరికీ ఉచిత కరెంటు అందిస్తామని ఎవరికైనా కరెంట్ బిల్లు వచ్చినట్లయితే ఎవరు చెల్లించవలసిన అవసరం లేదని అర్హులకు పూర్తిగా 200 యూనిట్లు ఉచితంగా ఇస్తామని 200 యూనిట్ల పైన వస్తేనే కరెంట్ బిల్లులు చెల్లించాలని హామీ ఇచ్చారు.. కానీ విద్యుత్ శాఖ అధికారులు మాత్రం కరెంట్ బిల్లు చెల్లించినట్లయితే విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నారు.. దీంతో చేసేదేమీ లేక నిరుపేద కుటుంబాలకు చెందిన అన్ని అర్హతలు ఉన్న తెల్ల రేషన్ కార్డు లేదనే సాకుతో ఉచిత కరెంటును అందించకపోవడంతో ప్రతి నెల వందల రూపాయలు విద్యుత్ చార్జీలు చెల్లిస్తున్నారు..గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు తెల రేషన్ కార్డ్స్ మంజూరు చేయలేదు.. కనీసం కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా తమకు రేషన్ కార్డ్స్ పొందుతామని ఆశతో ఎదురుచూస్తున్న వారికి రేషన్ కార్డులు గృహజ్యోతి అందని ద్రాక్ష గానే మిగిలి పోయింది...ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు స్పందించి వెంటనే నిరుపేద కుటుంబాలకు ఉచిత కరెంటును అందించే విధంగా, సాఫ్ట్వేర్ లో ఉన్న లోపాలను సవరిస్తూ గతంలో దరఖాస్తు చేసుకొని కంప్యూటర్ ఆపరేటర్లు చేసిన తప్పులను సవరణలు చేసే విధంగా,అనివార్య కారణాలతో అసలే దరఖాస్తు చేసుకొని వారికి అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రజల కోరుకుంటున్నారు..

# హత్య కేసును చేధించిన కోరుట్ల పోలీసులు

(మొదటి పేజీ తరువాయి...)

బోయిని సాగర్ ప్రకాశం రోడ్ లోని పంబాల నాగరాజ్ ఇంటికి వెళ్లి నానా హంగామా సృష్టించగా ఈ సమాచారం అందుకున్న గుద్దేటి వెంకటేష్, విజయ్, రాకేష్ లు నాగరాజ్ ఇంటికి వెళ్లి నాగరాజు తో గొడవ పడుతున్న సాగర్ ను వారి ఇంటి నుండి బయటకు గుంజుకొని వచ్చి నాలుగు రోడ్ల కూడలి నందు సాగర్ ను నెట్టివేయగా కిందపడి పోయాడు. ఆ సమయాన్ని అదునుగా చేసుకొని గుద్దేటి వెంకటేష్ తన వద్ద గల కత్తితో గొంతు కోసి సాగర్ ను చంపి నిందితులు సంఘటన స్థలం నుండి పరారయ్యారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశానుసారంగా మెట్పల్లి డిఎస్పి కే.ఉమామహేశ్వర రావు పర్యవేక్షణలో కోరుట్ల సీఐ బి.సురేష్బాబు, ఆధ్వర్యంలో ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది ఎల్లయ్య, పురుషోత్తం, విజయ్, సత్తయ్యలు నిందితుల పట్టుకోవడానికి గాలింపు చర్యలు చేపట్టగా గురువారం ఉదయం కోరుట్ల శివారులోని గుద్దేటి వెంకటేష్ యొక్క నాగులమ్మ బ్రిక్స్ ఫ్యాక్టరీ నందు నిందితులు ఉన్నారని పక్క సమాచారంతో కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్ వారి సిబ్బంది అక్కడికి వెళ్లి గుద్దేటి వెంకటేష్,గుద్దేటి విజయ్,తిప్పకాయల రాకేష్, పంబాల మధు, ఇప్పకాయల నరేష్,లను నిందితులను పట్టుకోవడం జరిగింది. వారి వద్ద నుండి మృతుడికి చంపడానికి ఉపయోగించిన ఒక కత్తి ,రెండు బైకులు, నాలుగు సెల్ఫోన్లను వారి వద్ద నుండి పోలీసులు సాధినపరుచుకున్నారు .ఏ–2నిందితుడు పంపాల నాగరాజ్ పరారీలో ఉన్నాడని అతడిని త్వరలో పట్టుకుంటామని డిఎస్పి ఉమామహేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా ఈ కేసు విచారణలో ఇంకెవరైనా నిందితులు ప్రమేయం ఉంటే వారిపై కూడా చట్టపరముగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన కోరుట్ల సీఐ బి.సురేష్ బాబు,ఎస్సై ఎస్.శ్రీకాంత్ వారి సిబ్బందిని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, మెట్పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు అభినందించారు.



## హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుగా ఊకంటి మల్లాచారి



ఇల్లందకుంట, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి

ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామానికి చెందిన ఊకంటి మల్లాచారిని హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షులుగా రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా మల్లాచారి మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మోతే ఎల్లారెడ్డి, ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్, కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి,మండల బాధ్యులకు, జిల్లా నాయకులకు ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారునికి కృతజ్ఞతలు తెలపారు.

## ఉత్సాహంగా ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు



సుల్తానాబాద్, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి

పెద్దపల్లి జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ వాలీబాల్ క్రీడా పోటీలు గురువారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉత్సాహంగా జరిగాయి. జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14, 17 బాల బాలికల వాలీబాల్ పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను జిల్లా డీవైఎస్‌వో సురేష్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు తదితరులు క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డివైఎస్ ఓ సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ క్రీడల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. సుల్తానాబాద్ పట్టణం క్రీడలకు పుట్టినిల్లు అని, గెల్లు మధుకర్ ఖోఖో క్రీడలో అంతర్జాతీయస్థాయిలో ఆడి మన సుల్తానాబాద్ కు పెద్దపెల్లి జిల్లాకు మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకొచ్చాడని, విద్యార్థులు క్రీడల పైదృష్టి సారించి జిల్లాకు పలు పథకాలు సాధించాలని సూచించారు. మన రాష్ట్రంలో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఉన్నత ఉద్యోగాలతో పాటు ఖరీదైన ఇళ్ల స్థలాలు మన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. సాయంత్రం కాలంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మూస్త్యాల రవీందర్, పెద్దపల్లి పేట అధ్యక్షుడు సురేందర్, కార్యదర్శి దాసరి రమేష్, పేట రాష్ట్ర బాధ్యులు శోభ, కాంప్లెక్స్ హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, సీనియర్ క్రీడాకారుడు కుమార్ కిషోర్, జోనల్ కార్యదర్శులు లక్ష్మణ్, మాధురి, కడారి రవీందర్, ఫిజికల్ డైరెక్టర్స్ దాసరి ప్రసాద్, ప్రణయ్, సంధ్య, ఆసియా, హరికృష్ణ, రాజేందర్, సత్యం, విష్ణు, అజ్జు, కుమార్, శ్రీనివాస్, కొమురయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

### ప్రైవేట్ డిగ్రీ ,పీజీ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరపాలి

### పేద గ్రామీణ విద్యార్థులకు న్యాయం చేయాలి పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు




జమ్మికుంట, అక్టోబర్17, ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలలో చదివే విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంగిడి కుమార్, ముల్కల మారుతి డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలలో చదివే విద్యార్థుల కు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ గత మూడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని, రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలు నిరవధిక బంద్ కి పిలుపునిచ్చారు...గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సిన స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ మూడు సంవత్సరాలుగా విడుదల చేయలేదని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులకు పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని అన్నారు.. డిగ్రీ కళాశాలలు బంధు నిర్వహించడం వల్ల విద్యార్థులు చదువులకి ఆటంకం కలుగుతుందని ప్రభుత్వం స్పందించి డిగ్రీ , పీజీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి కళాశాలలో తెరిపించాలని డిమాండ్ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేకపోతే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు..

## ఘనంగా పోచమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు



హుజురాబాద్, అక్టోబర్17, ప్రజాజ్యోతి

హుజురాబాద్ మండలం లోని పోతిరెడ్డి పేట గ్రామంలో పోచమ్మ తల్లి నాభి శిల భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్ల నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా పోచమ్మ తల్లిని గ్రామ నలువీదులలో ఊరేగించి అంగరంగ వైభవంగా ఊరేగింపు ఉత్సవ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించినారు.. ఇట్టి ఉత్సవ కార్యక్రమములో పాల్గొన్న గ్రామ బీసీ నాయకులు పెన్షనర్ సంఘం కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ పట్నం నుండి పల్లె వరకు ప్రజలందరూ తండోపతండాలుగా తరలివచ్చి పోతిరెడ్డిపేట పోచమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లిస్తున్నారని, పోచమ్మ తల్లి అందరిని ఆయురారోగ్యములతో సుఖశాంతులతో చూడాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.. అమ్మవారి ఉత్సవ కార్యక్రమాలను ఇంతకంటే ఘనంగా ఎల్లప్పుడూ నిర్వహించాలని కోరుతూ కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించినారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, కమిటీ చైర్మన్ మూలచంద్రశేఖర్ రెడ్డి, సందేల వెంకన్న, రాజు, మంతెన సురేందర్, డాక్టర్ మామిడి రమేష్, కమిటీ సభ్యులు తంగేపల్లి సమ్మయ్య, సందుపట్ల రాజేందర్, జూపాక కృష్ణమూర్తి, పైడిపల్లి శ్రీనివాస్, కొండూరి సమ్మయ్య, బొల్లవేణి శంకర్, వెన్నంపల్లి నాగరాజు, గాజే పోచయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..


## రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా పోటు మల్లారెడ్డి నియామకం

### రెడ్డిల హక్కుల సాధనకు కృషి చేస్తా..

### ధన్యవాదాలు తెలియజేసిన పోటు మల్లారెడ్డి..



చిగురుమామిడి, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి




కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్య వేదిక సమావేశంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పోటు మల్లారెడ్డిని నియమిస్తూ రెడ్డి సంఘాల జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని పోటు మల్లారెడ్డికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పోటు మల్లారెడ్డి మాట్లాడుతూ రెడ్డి హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని,రెడ్డి సంఘాల అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని మల్లారెడ్డి తెలిపారు.రానున్న కాలంలో రెడ్ల కష్టాలలో,ఆపదలో పాలుపంచుకుంటానని పోటు మల్లారెడ్డి చెప్పారు.రెడ్డి సంఘం సభ్యులు సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తానని చెప్పారు.తన నియామకానికి కృషి చేసిన సంఘం పెద్దలకు మల్లారెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,సంజీవరెడ్డి,పన్యాల వాసుదేవారెడ్డి,జంగా రాజిరెడ్డి సంధి రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు తక్షణమే పరిష్కారం

### –ఎన్పిడిసిఎల్ పెద్దపల్లి జిల్లా ఎస్ఇ బొంకూరి సుదర్శన్



రామగిరి, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి

విద్యుత్ సమస్యలు తమ దృష్టికి వస్తే తక్షణమే పరిష్కారం చేయడం జరుగుతుందని ఎన్పిడిసిఎల్ పెద్దపల్లి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ ఇంజనీర్ బొంకురి సుదర్శన్ అన్నారు. గురువారం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో విద్యుత్ సమస్యలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే పాత ఎల్టి లైన్ తరచుగా తెగిపోనుందని పలువురు ఎస్ ఈ దృష్టికి తీసుకుపోగ పాత ఎల్ టి లైన్ స్థానంలో కొత్త వైర్ వేయడం జరుగుతుందని సుదర్శన్ తెలియజేశారు. ప్రజలు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అటువంటి సమస్యలను తమ సిబ్బంది చేవెను వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి పొలం బాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని స్పష్టం చేశారు. గ్రామాల్లో పోలాల పై వైర్లు లూప్ ఉన్నచో తమ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే తమ ధ్యేయమని ఎస్ ఈ ,అన్నారు. లో వోల్టేజ్ సమస్య తీర్చడానికి మరికొన్ని సబ్స్టేషన్లు వేయడం జరుగుతుందని అలాగే ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంచడం జరుగుతుందని అన్నారు. గృహలక్ష్మి అర్హులైన వారందరికీ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయన వెంట టెక్నికల్ డిఈ బి.రవి, సబ్ ఇంజనీర్ సతీష్, లైన్ మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాలక ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలి

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో




భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సదాలక్ష్మి దేశంలోని మహిళలందరికీ అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని, పాలక ప్రభుత్వాలను భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సదాలక్ష్మి డిమాండ్ చేశారు.గురువారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు)కరీంనగర్ జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షురాలు కిన్నెర మల్లవ్వ అధ్యక్షతన జరిగినది.సమవేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన సదాలక్ష్మి మాట్లాడుతూ దేశం వ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు,రోజురోజుకు పెరిగిపోతున్నాయని,మహిళలు అనేక రకాలుగా హింసించబడు తున్నారని,బభాదిత మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలను అమలు చేస్తూ,మరిన్ని కఠినమైన చట్టాలు చేయాలని,ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని పాలకులను డిమాండ్ చేశారు.చట్ట సభల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళలకు ప్రాతినిధ్యం ఉండే విధంగా చట్టం చేయాలని సదాలక్ష్మి డిమాండ్ చేశారు .జిల్లా అధ్యక్షురాలు కిన్నెర మల్లవ్వ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద ,మధ్యతరగతి మహిళల అభ్యున్నతి కోసం,వారి ఆర్థికాభివృద్ధి కోసం,ప్రభుత్వాలు కృషి చేయాలని,విద్యాలయాల్లో బాలికలకు అసౌకర్యం కలగకుండా మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాళ్ళు భారతి, జి.శారద, రాజేశ్వరి, స్వప్న, మంజుల, లక్ష్మి, స్వరూప, అరుణ తదితరులు పాల్గొన్నారు

## 'ఆరోగ్య మహిళ 'పై అవగాహన కల్పించాలి : కలెక్టర్



ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో

ఆరోగ్య మహిళా కార్యక్రమం పై మహిళలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్య సిబ్బందికి సూచించారు.గురువారం రేకుర్తిలోని బస్తీ దవాఖానను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్, మందుల గది, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం డీఎంహెచ్ఓ సుజాతను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. బస్తీ దవాఖానాలో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలు, రోగనిర్ధారణ పరీక్షల గురించి మహిళలకు వివరించాలన్నారు. కుక్క,పాము కాటు బాధితులు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు వైద్యంపై అవగాహన కల్పించేలా బస్తీ దావఖానాలో టీవీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యాధికారి మౌల్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

## సీసీఐ ఆధ్వర్యంలో ప్రత్తి కొనుగోలు కేంద్రాలు



జమ్మికుంట, అక్టోబర్17, ప్రజాజ్యోతి

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీసీఐ ఆధ్వర్యంలో ఏడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఉన్నత శ్రేణి కార్యదర్శి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వైభవ్ కాటన్, వజ్రకల్ప కాటన్,లక్ష్మి కాటన్,నరసింహ కాటన్,సరిత కాటన్,రాజశ్రీ కాటన్,సీతారామ కాటన్ మిల్లులలో రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మకాలు చేసుకోవచ్చని పైన తెలిపిన కొనుగోలు కేంద్రాలలో భారతీయ పత్తి సంస్థ, వరంగల్ – శాఖ వారి ద్వారా పత్తి కొనుగోళ్ల కోసం కంప్యూటర్ సాఫ్ట్వేర్ ఇన్స్టాలేషన్ చేయబడిందని తెలిపారు.. రైతులు పండించిన పత్తి ని అమ్ముకునేందుకు రైతులు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్,పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ తో అనుసంధానం చేసుకున్న బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్. తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలని తెలిపారు.పత్తిని ఆరపెట్టుకొని తేమ శాతం 8% నుండి 12% వరకు వుండే విధంగా పత్తి ని తీసుకొని వచ్చి సీసీఐ వారికి అమ్ముకోవాలని అన్నారు..సీసీఐ మద్దతు ధర 7,521.00 నుండి 7,720.16 వరకు ఉందని రైతులు దళరులను నమ్మి మోసపోకుండా మార్కెట్ కు వచ్చి మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులకు పిలుపినిచ్చారు.

## ఇద్దరు నిందితులకు జైలు శిక్ష

సుల్తానాబాద్, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి

కర్రలతో దాడి చేసి ఓ మహిళను గాయపరచిన కేసులో సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ బుధవారం ఇద్దరు నేరస్థులకు సంవత్సరం ఆరు నెలలు జైలుశిక్షతో పాటు ఐదు వందల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. కేసు వివరాల్లోకి వెళితే నవంబర్ 11,2018లో నిందితులు టపాసులు కాలుస్తూ తన ఇంటి కాంపౌండ్ లో వేసి కర్రలతో దాడి చేసి తలకు బలమైన గాయం చేసినట్లు ఓ మహిళ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా నిందితులపై ఐపిసి 326, 324, 506 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయనైనది. కోర్టులో విచారణ అనంతరం బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి శాస్త్రీనగర్ కు చెందిన కల్వల లక్ష్మయ్య, కల్వల వినీష్ లకు ఒక సంవత్సరం ఆరు నెలలు జైలు శిక్ష తో పాటు ఐదు వందల రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి దుర్గం గణేష్ తీర్పు ఇవ్వడమైనది.

## పట్టభద్రుల గొంతుకనవుతా...

### చింతకుంట లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి ప్రచారం

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో



నిరుద్యోగులు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి పట్టభద్రుల గొంతుకనవుతానని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్త పల్లి మండలం చింతకుంట సాంఘిక సంక్షేమ, ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు... రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల అండగా ఉంటానని పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో ముందుంటానని.నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం కృషి చేస్తానని అన్నారు.

## ఎస్.ఐ జంగిలి రమేష్ కి మాతృవియోగం

రామగిరి, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి



రామగిరి మండలం కల్వచెర్ల గ్రామనికి చెందిన సైబర్ క్రైమ్ ఎస్.ఐ జంగిలి రమేష్ తల్లి జంగిలి అమృతమ్మ (61) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధడుతున్న అమృతమ్మ చికిత్స తీసుకుంటూ తుది శ్వాశ విడిచారు. గురువారం గ్రామంలో అంత్యక్రియాలు జరుగగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు గంట వెంకట రమణా రెడ్డి,అరెల్లి కొమురయ్య గౌడ్, కొట్టే సందీప్, కొలిపాక సత్తయ్య, పీవీరావు, తన్నీరు ప్రదీప్, పాలేటి రవి, తాటి.రవీందర్, బంక్ మల్లేష్ తదితరులు అంత్యక్రియలలో పాల్గొనీ వీడ్కోలు పలికారు.

## పేద విద్యార్ధినికి రూ.పదివేలు ఆర్థిక సాయం



ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో

కరీంనగర్ లోని రిషికాన్వెంట్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న పేద విద్యార్థిని సాత్విక స్కూల్ ఫీజు కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు మాట్లాడుతూ 2016 సంవత్సరం నుంచి పేద కుటుంబానికి చెందిన సాత్విక స్కూల్ ఫీజు కోసం పదివేల రూపాయలను ఆర్థిక సాయం కింద అందజేస్తున్నామని పేర్కొన్నారు. తమ క్లబ్ తరపున పెద్ద ఎత్తున సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. పేద ప్రజలకు తోచిన విధంగా తమ క్లబ్ తరపున సహాయ సహకారాలు అందిస్తున్నామని వివరించారు. సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సైతం తమ క్లబ్ తరపున విస్తృతంగా సేవ కార్యక్రమాలు చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడు ముక్క శరత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి మ్యాడం శివకాంత్, కోశాధికారి బట్టు వినోద్, పిఆర్ఓ ఎలగందుల మునీందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కృష్ణ చైతన్య నియామకం

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో



తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మెతుకు కృష్ణ చైతన్యను నియామకం చేసినట్లు తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వరుల గౌతం కుమార్ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ లో జరిగిన పద్మశాలి సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో కృష్ణ చైతన్యకు నియామక పత్రం అందజేశారు. జిల్లా యువజన సంఘంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, సంఘ అభివృద్ధికి విశేషంగా కృషి చేశాడని, వారి సేవలను గుర్తించి ఉపాధ్యక్షుడిగా నియామకం చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెతుకు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తన నియామకానికి సహకరించిన పద్మశాలి సంఘం జిల్లా నాయకులు,యువజన సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సదాశయ ఫౌండేషన్ సభ్యులకు దక్కిన అరుదైన గౌరవం

### ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నుండి ఆహ్వానం తరలివెళ్లిన సదాశయ ఫౌండేషన్ సభ్యులునేత్ర దానం పై అవగాహన కల్పించడం పై ప్రశంసా పత్రాలు




**జమ్మికుంట, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి ):**

ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో 50వేల కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలు చేసి రికార్డు సాధించిన సందర్భంగా జరిపిన వేడుకలకు సదాశయ ఫౌండేషన్ సభ్యులకు ఆహ్వానం రాగ మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లోని ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కి ఓదెల, జమ్మికుంట, గోదావరిఖని,హన్మకొండ,కమాన్పూర్,అబ్బిడిపల్లి,కన్నాల ప్రతినిధులు హాజరు అయినట్లు సదాశాయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలు 50వేల ఆపరేషన్స్ జరగడానికి సహకారం అందించిన వివిధ ప్రాంతాల సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు, ఆహ్వానించగానే సుదూర ప్రాంతాల నుండి వచ్చి జయప్రదం చేసిన వారందరికి చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వరరావు,ఐ బ్యాంక్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సునీత,దాస్ నెట్ వర్క్ డైరెక్టర్ డాక్టర్ సుజాత అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె.యస్ వాసు , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నరహరి , లయన్స్ క్లబ్ కమాన్ పూర్ ప్రధాన కార్యదర్శి శంకర్,ప్రతినిధులు పృథ్విరాజ్ జి.వెంకటేశ్వర్లు, ఎం. జగదీశ్వర్,వేణు, సంతోష్, శంకర్, చంద్రశేఖర్ అబ్బిడిపల్లి మాజీ సర్పంచ్ ఒజ్జ కోమల శ్రీనివాస్ లను చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వరరావు ప్రశంసా పత్రం అందించి వారిని సత్కరించి అభినందించారు .

## సాయి నగర్ లో ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి

### కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టండి...

### మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన సాయి నగర్ కాలనీ వాసులు...



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

కరీంనగర్ పట్టణంలోని సాయినగర్ లో సర్వే నెంబర్ 1479లో గల ప్రభుత్వ భూమిని తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సాయి నగర్ కాలనీవాసులు గురువారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కరీంనగర్ పట్టణం, 45వ డివిజన్, సాయినగర్ లోని సర్వే నెంబర్ అయిన 1479 లో గల ప్రభుత్వ భూమికి కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, అక్రమంగా కబ్జా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ స్థలంలో ఇంటి అనుమతులు నిర్మాణం కోసం కరీంనగర్ మున్సిపల్ లో దరఖాస్తు చేసుకొని, తప్పుడు పద్ధతిలో ఇంటి నిర్మాణానికి అనుమతులు పొందడానికి భూ కబ్జాదారులు ప్రయత్నిస్తున్నారని కాలనీవాసులు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దృష్టి తెలియజేశారు.. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, వారికి ఎలాంటి ఇంటి నిర్మాణ అనుమతులు ఇవ్వకుండా, సాయినగర్ లోని ప్రభుత్వ స్థలాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకొని , కాలనీ వాసుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు వారు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో సాయినగర్ కాలనీ వాసులు బొద్దు అశోక్ కుమార్, మాట్ల బెనర్జీ, కట్ల అభిషేక్, బొద్దు రవీందర్, కుమ్మరి నవసచిన్ , నేరళ్ళ రాజశేఖర్, కుమ్మరి దినేష్, అరవింద్, దినేష్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఆశీర్వదిస్తే, సేవకుడిలా పనిచేస్తా..

### నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తా..

### ప్రతి పట్టభద్రుడు నవంబర్ 06 లోపు విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

### సైదాపూర్ మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను ఎమెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు. గురువారం సైదాపూర్ మండలం లోని పలు హై స్కూల్,జూనియర్, ఆదర్శ పాఠశాలలో ప్రచారం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుదోగులకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు..స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రయివేట్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు... పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదలకు కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయిస్తానని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. గతంలో ఎమ్మెల్సీ పదవిని రాజకీయాల కోసమే వాడుకున్నారని అన్నారు. ఎమెల్సీగా ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు... ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## రైతులు పురుగుమందుల వాడకంపై అవగాహన






**సైదాపూర్ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి )**

సైదాపూర్ మండలం లోని రామాచంద్రపుర్ గ్రామంలొ గ్రామ రైతులకు డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ – నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులతో ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పక రక్షణ దుస్తులు(పి. పి. ఈ )ధరించాలని, ప్రమాదవ శాత్తు పురుగు మందు శరీరం పై పడినట్లయితే ఈ మందు మన శరీరంలోకి ప్రవేశించే ఆస్కారం ఉంది. ఈ మందు జననేంద్రియాల నుండి 100% శరీరంలోకి వెళ్లే ఆస్కారం ఉంది. దీని వల్ల మనుషులకు రకరకాల జబ్బులు,చర్మ రోగాలు, క్యాన్సర్లు వచ్చే అవకాశ ఉంటుందని. అందుచేత రక్షణ దుస్తులు అనగా ముఖానికి మాస్క్, తలకి హెల్మెట్ ,శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు, కళ్ళకి అద్దాలు, చేతులకు గ్లౌజులు, కాళ్ళకి బూట్లు వేసుకొని స్ప్రే చేయాలని,అలాగే ఎరుపు రంగు గుర్తు కలిగినటువంటి మోనో ఇతర మందులు వాడరారని, పురుగు మందులు కొట్టేటప్పుడు రెండు మూడు రకాల పురుగు మందులు కలిపి కొట్టరాదని, మార్కెట్లో కాంబినేషన్ రూపంలో కాంబినేషన్ పురుగు మందులు దొరకడం జరుగుతుంది. ఈ కాంబినేషన్ పెస్టిసైడ్స్ వాడాలని, రైతులు ILO–138 ప్రకారం బాల కార్మికులతో ఎలాంటి పనులు చేయించరాదు.★ 18 సంవత్సరాలు నిండిన వారే ప్రమాదకరమైన పనులు చేయాలని, రైతులు కూలీలకు కనీస వేతన చట్ట ప్రకారం కూలీ డబ్బులు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, రైతులు తమ పంట యొక్క వివరాలను పెట్టుబడి కార్డులో రాసి భద్రపరుచుకోవాలి అని, పైన చెప్పిన విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణను కాపాడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.సి.ఐ సమన్వయకర్తలు రమేష్,సాయికిరణ్,తిరుపతి, జితేందర్ రెడ్డి, , సోనీ, మమత, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## ఆయిల్ ఫామ్ రైతులకు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం

**ముత్తారం అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి )**



కృషి విజ్ఞాన కేంద్రము, రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని మైదంబండ, హరిపురం గ్రామాలలో పసుపు, బంతి ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించారు, పసుపు పంట నాలుగు నెలల వయసులో ఉండి కొమ్ము అభివృద్ధి చెందే దశలో ఉన్నట్లు గమనించడం జరిగింది. అలానే కొమ్ము మంచిగా అభివృద్ధి చెందడానికి రైతు సోదరులు ఎకరానికి 50 కిలోల యూరియా మరియు 25 కిలోల పొటాష్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పసుపులో అక్కడక్కడ మచ్చ తెగులు గమనించడం జరిగింది. రైతు సోదరులు దీని నివారించడానికి ప్రొఫికోనజోల్ అనే మందును ఒక మిల్లీలీటరు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని సూచించారు. అదేవిధంగా రానున్న కాలంలో దుంప ఈగ సోకే అవకాశం ఉన్నందున రైతు సోదరులు ఎరువుతో పాటు ఎకరానికి 5 కిలోల వేప పిండి మరియు 10 కిలోల కార్బోఫిరాన్ 3జి గోలీలను వేసుకోవాల్సిందిగా సూచించారు. తదనంతరం కృషి విజ్ఞాన కేంద్రం వారు IISR టర్మరిక్ స్పెషల్ అనే సూక్ష్మధాతు మిశ్రమమును రైతులకు అందజేయడం జరిగింది ఒక కేజీ మిశ్రమాన్ని ఒక ఎకరానికి వాడుకోవడం వల్ల పసుపు యొక్క దిగుబడి 20% పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. రైతు సోదరులు కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి కిల్లా మరియు వ్యవసాయ శాఖ ఇస్తున్న సూచనలు అందిపుచ్చుకొని ఈ సంవత్సరము బంతి పంటను సకాలంలో నాటుకోవటం వల్ల బతుకమ్మ పండుగకి పూలు వచ్చి రైతులు మంచి ఆదాయమును పొందగలిగినారు ఇదే బంతి పంట దీపావళి మరియు సంక్రాంతి వరకు కూడా రైతులకు ఆదాయం వచ్చే విధంగా ఉంది. ప్రస్తుతానికి బంతిలో అక్కడక్కడ పేను మరియు పురుగును గమనించడం జరిగింది దీని నివారణకు పాస్ 1.5 మిల్లీలీటర్లు లేదా డైమితోఎట్ గాని రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటికి గాని కలిపి పిచికారి చేసుకోవడం వల్ల నివారించుకోవచ్చు అని సూచించారు. తదుపరి ఆయిల్ పామ్ పంటను సందర్శించి పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న సోదరులు సకాలంలో నీటిని మరియు ఎరువులను అందించవలసి ఉంటుందని తెలిపారు. ఎరువులు ప్రతి మూడు నెలలకు ఓసారి సంవత్సరంలో నాలుగు సార్లు ఇవ్వాలని సూచించారు. మొదటి మూడు సంవత్సరములు ఆయిల్ పామ్ పంటలో అంతర పంటలుగా కూరగాయలు, అలచంద వంటి పంటలను వేసుకొని అదనపు ఆదానం పొందాలి అన్నారు.

# ప్రైవేటు ఉద్యోగులకు సంరక్షణ చట్టం తేవాలి

### రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ అందివ్వాలి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



*హుజురాబాద్, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి*

ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం సంరక్షక చట్టం తేవాలని కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత తరుణంలో ఫీ రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో ప్రైవేటు కళాశాలలు నిరవధిక బందును కొనసాగిస్తున్నాయన్నారు. రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం ఒకేసారి కాకుండా విడతల వారీగా మంజూరు చేస్తే ప్రైవేటు కళాశాలల యజమాన్యాలు, ఉపాధ్యాయులు బాగుపడతాయని అన్నారు. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉన్నత చదువులు చదవడం కోసం రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని. దానిని ప్రతి ప్రభుత్వం కొనసాగించాలనిఅన్నారు. ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలో చదువుకునే వ్యక్తుల సంఖ్య ఎక్కువగా ఉండాలని. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే మిసైల్ లో అవసరం లేదని. కేవలం చదువు లేని పిల్లలు ఉంటే సరిపోతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం రియంబర్స్మెంట్ను విడుతల వారీగా మంజూరు చేస్తే విద్యావ్యవస్థలు బాగుపడతాయని అన్నారు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు ప్రభుత్వం సరైన బెనిఫిట్స్ ఇవ్వడం లేదని. దాంతో వారు తీవ్రమైనటువంటి ఆవేదనతో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఒక ఉద్యోగి ఎప్పుడు రిటైర్మెంట్ అవుతుందో ముందే తెలుస్తుంది. కావున ఆ ఉద్యోగికి సంబంధించిన అన్ని రకాల బెనిఫిట్స్ రిటైర్మెంట్ రోజు ఇస్తే ఆ కుటుంబం బాగుపడుతుందని అన్నారు. ప్రైవేటు ఉద్యోగుల సంరక్షణచట్టం తేవాలి. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు లభించవని ప్రైవేటువిద్యాసంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డు, 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తే ప్రైవేటు ఉద్యోగులు సైతం ధీమాగా పని చేసుకుంటారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల సంరక్షణ చట్టం ఏర్పాటు చేసేలా తన గొంతు ఉంటుందని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ఉద్యోగస్తుల సమస్యలతో పాటు ప్రైవేటు ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం కోసం గత 10 సంవత్సరాలుగా కృషి చేసిన విషయం రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులకు విధితమేనని అన్నారు. కరోనా సమయంలో ప్రైవేటు ఉద్యోగస్తులకు 25 కిలోల బియ్యాన్ని, 2 వేల రూపాయల నగదును ప్రభుత్వం ద్వారా అందించిన విషయం ఆయన గుర్తు చేశారు. తాను పోటీ చేస్తున్నది ప్రైవేటు ఉద్యోగస్తుల సంక్షేమం కోసం, ఉద్యోగస్తుల రిటైర్మెంట్, ఉద్యోగస్తుల బెనిఫిట్స్ కోసం కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తులసీదాస్, వాసుదేవ రావు, మురళి, పున్నంచందర్, పాడి జైపాల్ రెడ్డి, వెంకట రమణ, డాక్టర్ వి.స్వరూపరాణి, విజేందర్ రెడ్డి, వనమాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శం

### అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనారాయణ



*కరీంనగర్ క్రైం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి*

వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శమని అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీ నారాయణ అన్నారు.గురువారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.వాల్మీకి చిత్రపటానికి డీసీపీ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ రామాయణాన్ని రచించి శ్రీరాముడి జీవితాన్ని ప్రజల హృదయాల్లో సజీవంగా ఉండేలా చేసిన మహాకవి వాల్మీకి మహర్షి అని గుర్తు చేశారు,మానవతా సందేశం ద్వారా వాల్మీకి మన నాగరికత,సంస్కృతికి అమూల్యమైన వారసత్వ సంపదగా నిలిచిపోయారని అన్నారు,ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్,శ్రీధర్ రెడ్డి,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన ఆదికవి వాల్మీకి

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

*సుల్తానాబాద్, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి*

రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన ఆదికవి వాల్మీకి అని అన్నారు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు. గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన ఆదికవని, ఏకాగ్రతతో విద్యను అభ్యసించిన మహోన్నత వ్యక్తి అని అలాంటి మహోన్నత వ్యక్తి జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మేనేజర్ అలీమొద్దీన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ నియంత్రణపై ప్రత్యేక డ్రైవ్



*కొడిమ్యాల, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొడిమ్యాల మండలంలో ప్లాస్టిక్ నియంత్రణపై ఎంపీడీఓ స్వరూప ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.గ్రామాలలో పారిశుధ్య కార్మికులు పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ దుకాణదారులు,హోటల్ నిర్వాహకులు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని,ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వేస్తే చర్యలు తప్పవన్నారు.

# భారీ వర్షాలకు నేలకొరిగిన ఇల్లుకు ఆర్థిక సహాయం అందించండి

### ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని తహసిల్దార్ కు వినతి



*చిగురుమామిడి, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి*

చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి గ్రామానికి చెందిన మావురపు కనుకవ్వ అనే మహిళ ఇల్లు భారీ వర్షాలకు నెలకొరిగింది దీనితో వారి కుటుంబం వీధిన పడ్డది నిరుపేద రాలైన మొరపు కనకవ్వ ఆర్థిక సహాయం కోసం తహశీల్దార్ కి వినతిపత్రం సోమవారం అందజేశారు అలాగే ఇల్లు నిర్మించుకుని స్తోమత లేనందున ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కి సహకరించవలసిందిగా సంబంధిత తహసిల్దార్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

### అనుమతులు లేకుండా రవాణా చేస్తే చట్ట రీత్యా చర్యలు

### ఎవరిని ఉపేక్షించేది లేదు

### ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్

*జమ్మికుంట, అక్టోబర్17 ప్రజాజ్యోతి*



ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ అన్నారు..గురువారం ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామ శివారులో ఇసుక తరలిస్తున్న నరెడ్లసన్నీ, బిట్ల అశోక్ లపై టేకుర్తి గ్రామ శివారులో ట్రాక్టర్ లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న కుక్కల రాజ్ కుమార్, కుక్కల రమేష్ లపై మరొక ట్రాక్టర్ పిట్ల అంజి, కుక్కల రమేష్ లపై మొత్తం 3 ట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని 5గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

# నీటి ఎద్దడిని పరిష్కరించండి

### – జీఎం నీ కోరిన టీబీజీకేఎస్ నాయకులు నాగేల్లి సాంబయ్య



*రామగిరి, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి*

ఆర్జి–3 డివిజన్ లోని కార్మికుల నివాస సముదాయాలను వెంటాడుతున్న నీటి ఏద్దడినీ సమస్యను పరిష్కరించాలని ఆర్జి–3 ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య ఆర్జీ–3 జీఏం నరేంద్ర సుధాకర్ రావునీ పత్రిక ప్రకటన ధ్వారా కోరారు. గత మూడు నెలలుగా సెంటినరీ కాలనీలో క్వాటర్స్ ల్లో నీటి ఏద్దది తీవ్రమైందనీ, పండుగ రోజున సైతం కార్మిక కుటుంబాలు నీటి ఎద్దడిని ఎదుర్కొని నానా అవస్థలు పడ్డారన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నమని చేపుతున్నప్పటికి ఇక్కడున్న అధికార యంత్రంగం పూర్తిస్థాయిలో కార్మికుల సమస్యలను పరిష్కరించలేక పోతుందన్నారు. కాలనీలోని క్వార్టర్లలో పూర్తి స్థాయిలో నీటి సరఫరా కాకపోవడం ఇబ్బందులకు గురి చేస్తుందనీ పేర్కొన్నారు. నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి రెసిడెన్షియల్ కమిటీతో నివాస సముదాయాల్లో అధికారులు పాదయాత్ర చేసి, సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమస్యపై ఆర్జీ– 3 జీఎం ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని, లేని పక్షంలో కాలనీ మహిళలతో ఖాళీ బిందెలతో జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు.